

రామచంద్రగూడలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై పూలవర్షం కురిపిస్తున్న ప్రజలు



ప్రచారానికి వస్తున్న మంత్రికి అభివాదం చేస్తున్న గిరిజన మహిళలు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి.. తెలంగాణకు సీఎం కేసీఆరే బలం..

# మాది సంక్షేమ రాజ్యం

**కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలి : మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి**




సబితాఇంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, ఇంటూరి అంకిరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం మర్వాడీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఆర్కేపురం, నవంబర్ 18 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో విశ్వనగరంగా రూపొందిన హైదరాబాద్‌లో లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించామని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో యువ నాయకులు కార్తీక్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలో అన్ని రాష్ట్రాల, ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. శాంతిభద్రతలతో పాటు అన్ని రంగాల్లో నివాసయోగ్యమైన హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి అమోఘం అన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా మారుతున్న క్రమంలో నేడు జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ స్థాపించడం వల్ల నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌లో వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయిస్తుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాతనే ఇక్కడ సమస్యలకు మోక్షం లభించిందన్నారు. గతంలో ఎల్బీనగర్ ప్రాంతం ఎట్లుండెనో ఇప్పుడు ఎట్ల మారిందన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని సూచించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

### మార్వాడీలకు తగిన గుర్తింపు

మహేశ్వరం, నవంబర్ 18: తెలంగాణ రాష్ట్రంలోనే మార్వాడీలకు తగిన గుర్తింపు దక్కిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలోని పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్‌లో మార్వాడీల ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని అన్ని కులాలకు, మతాలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కూన యాదయ్య, మనోహర్, దోమశ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌గౌడ్, ఎంఏ సమీర్, కంది రమేశ్, బురమోని నర్సింహయాదవ్, పొల్కం బాలయ్య, కడమోని ప్రబాకర్, కో– ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మార్వాడీల సంఘం అధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి బీకారం, బోలారం, ఓం ప్రకాశ్, రాజురాం, లుంబారాం, జగదీశ్ చౌదరీ, చీలరాం తదితరులు పాల్గొన్నారు.

### మహేశ్వరం మండల పరిధిలో..

మహేశ్వరం, నవంబర్ 18: మహేశ్వరం మండల పరిధిలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు చిలక మర్రి నర్సింహ, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బుసగల్ల జంగయ్య, రాఘవేందర్‌గౌడ్, అంగోతు గోపాల్‌నాయక్, సర్పంచ్‌లు అనిత ప్రభారక్‌రెడ్డి, ముక్కెర యాదయ్య, శివిరాజునాయక్, మంత్రి రాజేశ్, థామస్‌రెడ్డి, స్లీవారెడ్డి, గుత్తి పద్మపాండు, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, శకుంతల, ఎంపీటీసీలు స్వప్నా రవీందర్, సువర్ణ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి

మహేశ్వరం, నవంబర్ 18: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ తెలిపారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్యతో కలిసి నిర్వహించారు. ముస్లిం సొసైటీ నాయకులు ఎస్‌కే ఆజాం, సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

- ఆర్కేపురం, నవంబర్ 18 : మంత్రి సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం వర్కింగ్ మహిళా అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి తెలిపారు. ఆర్కేపురంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.
- ఆర్కేపురం, నవంబర్ 18 : సరూర్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తాతో కలిసి బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్



నియామకపత్రాన్ని అందజేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 18 : బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. లేమూరు గ్రామానికి చెందిన ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్‌ను బీఆర్ఎస్ నియోజకవర్గం కార్యదర్శిగా నియమించి.. నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు కాకి రాములు, తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఆనేగౌని అంజయ్యగౌడ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, సామ మహేందర్‌రెడ్డి, ఆనేగౌని పాండుగౌడ్, చిర్ర సాయిలు, సొలిపేట అమరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ డీడీ కాలనీకి చెందిన సత్యనారాయణజీ ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు డిసెంబర్ నెల రేషన్‌కు రూ.25వేల చెక్కును శనివారం గృహ విద్యార్థులకు అందజేశారు. గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ తదితరులు ఉన్నారు. – *ఆర్కేపురం, నవంబర్ 18*